చికిత్స పొందుతూ యువకుడి మృతి

మంగపేట, అక్టోబర్27: మండల కేంద్రంలోని గంపోనిగూడేనికి చెందిన యువకుడు మద్దెల వెంకటేశ్(27) రోడ్డు ప్రమాదంలో గాయపడగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 24న సాయంత్రం వెంకటేశ్, అతని స్నేహితుడు మేకల రాము కలిసి గంపోనిగూడెం నుంచి మల్లూరు వైపుకు బైక్‌పై వెళ్తుండగా మల్లూరు వైపు నుంచి మంగపేట వైపునకు వస్తున్న ఓకారు అతి వేగంగా వచ్చి వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంకటేశ్, రాముకు తీవ్ర గాయాల య్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంకటేశ్‌ను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు, రామును వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ వెంకటేశ్ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, కొడుకు ఉన్నారు. వెంకటేశ్ తండ్రి మద్దెల ఏకాంతం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి

- కొనుగోలు కేంద్రాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయండి
- అన్నదాతలు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 27: రైతులకు ఎ లాంటి ఇబ్బందులు కలుగకుండా వానకాలం వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, అధికారులతో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున నిబంధనల మేరకు ధాన్యాన్ని కొను గోలు చేయాలని, గన్నీ బ్యాగులు, టార్పా లిన్లు, ప్యాడి క్లీనింగ్ యంత్రాలు, టెంట్లు, మంచినీళ్లు, కుర్చీలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 25 లక్షల గన్నీ బ్యాగుల అవస రం ఉంటుందని, కొరత ఉంటే మిల్లర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తెలిపా రు. ఎఫ్ఏక్యూ నియమాలు గల ఫ్లెక్సీలను కొనుగోలు కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యా న్ని తీసు కురావాలని అన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్‌కార్డును రైతులు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని, అవి లేని యెడల స్థానిక వ్యవ సాయ శాఖ అధికారి అనుమతి లెటర్ తీసుకురావాల న్నారు. ధాన్యంలో తేమ తక్కువగా ఉండేలా, ఎలాంటి తాలు, రాళ్లు, మట్టి గుళ్లలు లేకుండా చూసుకోవాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీవో పురుషోత్తం, డీసీఎస్‌వో నర్సింగరావు, సివిల్ సప్లై డీఎం రాఘవేందర్, డీఏవో విజయభాస్కర్, డీసీవో కనకశేఖర్, పీఏసీఎస్ సీవోలు, ఏపీఎంలు, రైస్‌మిల్లర్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

ములుగు ప్రభుత్వ బాలికల పాఠశాలలో అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

శిక్షణ తరగతుల ఏర్పాట్లను పూర్తి చేయాలి: కలెక్టర్ త్రిపాఠి

ములుగురూరల్, అక్టోబర్27: ఎన్నికల సిబ్బంది పీఓ, ఏపీఓలకు నిర్వహించనున్న శిక్షణ తరగతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికల సిబ్బంది పీఓలు, ఏపీఓలకు నిర్వ హించే శిక్షణ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని అన్నారు. ఈ నెల 28,30వ తేదీల్లో రెండు రోజులు మాస్టర్ ట్రైనర్స్‌తో పీఓలు, ఏపీఓలకు, ఓపీఓలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి రోజు 450 మందికి, 2వ రోజు 350 మంది సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ డీఎస్ వెంకన్న, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, తహసీల్దార్ విజయభాస్కర్, జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించాలి: డీఎంహెచ్‌ఓ

ములుగురూరల్, అక్టోబర్27: అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయ సమావేశ మందిరంలో పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బం దికి అసంక్రమిత వ్యాధుల నివారణపై సమావేశం నిర్వహించా రు. నవంబర్ 1వ తేదీ నుంచి 3వ విడుత అసంక్రమిత వ్యాధు ల అవగాహన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. 30 సంవత్సరాలు పైబడిన వారికి రక్తపోటు, మధుమేహం, క్యా న్సర్‌కు సంబంధించిన వారికి పరీక్షలు చేసి మందులను అందిం చాలన్నారు. అదే విధంగా డబ్ల్యూహెచ్‌ఓ డాక్టర్ సతేంద్రనాథ్ వైద్యులు, సిబ్బందికి ప్రాజెక్టర్ ద్వారా వ్యాధుల లక్షణాలను కనిపెట్టే విధానాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బం ది తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, శ్రీనివాస్ ఉన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ అప్పయ్య

సమావేశంలో మాట్లాడుతున్న సిరికొండ ప్రశాంత్

బీఆర్ఎస్ గెలుపు కోసం కట్టుబడి ఉంటా

- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నా భవిష్యత్‌కు భరోసా ఇచ్చారు
- సమావేశంలో సిరికొండ ప్రశాంత్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 27: బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కట్టుబడి ఉంటానని ఎమ్మెల్సీ మధుసూదనాచారి కుమారుడు సిరికొండ ప్రశాంత్ అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూర్‌నగర్‌లో శుక్రవారం విలేకరు ల సమావేశంలో మాట్లాడుతూ క్రమశిక్షణ గల నా యకుడిగా బీఆర్ఎస్ పార్టీకి నష్టం జరగకూడదనే ఉద్దేశంతోనే భూపాలపల్లి అసెంబ్లీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నానని అన్నారు. ప్రజలకు, ఉద్యమకారులకు ఎమ్మెల్సీ మధుసూదనాచారి నాయకత్వంలో న్యాయం జరుగుతుందని, తాయి లాలకు, సొంత లాభం కోసం బీఆర్ఎస్ పార్టీని వీడిన వారందరు ద్వితీయ స్థానంలో ఉంటార న్నారు. కష్ట కాలంలో బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేస్తున్న వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నా భవి ష్యత్తుకు భరోసా నిచ్చారని, వారు ఆదేశిస్తే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం ప్రచారం చేస్తాన ని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నా యకులు కత్తి సంపత్, శ్రీరాములు, బండారి రవి, పైడిపల్లి రమేశ్, పాతాటి వెంకన్న, రంజిత్ గౌడ్, కిరణ్, సుమన్, సంతోష్ పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

- వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి
- డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్
- పీహెచ్‌సీల తనిఖీ

మహదేవపూర్/చిట్యాల, అక్టోబర్ 27 : విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ హెచ్చరించారు. శుక్రవారం మహదేవపూర్ మండల పరిధిలోని అంబట్‌పల్లి పీహెచ్‌సీ, చిట్యాల మండలం లోని ఒడితల పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, హాజరు రిజిస్టర్లను, వార్డులను పరిశీలించారు. రోగులకు పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పరిసరాలను పరిశీలించి పలు సూచ నలు చేశారు. పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది సమ యపాలన పాటించాలని సూ చించారు. రికార్డుల నిర్వ హణ సక్రమంగా ఉండాలని, ఎప్పటిక ప్పుడు రికార్డులను అప్‌డేట్ చేయాలని సూచిం చారు. ప్రజలకు అందుబాటు లో ఉంటూ మెరు గైన వైద్య సేవలందించాలన్నారు. అనంతరం ఒడి తలలో హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణ పనులను పరి శీలించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ జగదీశ్, మానిక, డాక్టర్ సముద్రాల విజయ్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ మాషూక్ అలీ, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రేపు టీబీజీకేఎస్ విస్తృత స్థాయి సమావేశం

హాజరు కానున్న ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 27(నమస్తే తెలంగాణ) : భూపాలపల్లిలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కార్యాలయంలో రేపు(ఆదివారం) ఉదయం 10 గంటలకు బ్రాంచి ఉపాధ్యక్షుడు బడితెల సమ్మయ్య అధ్య క్షతన సర్వసభ్య సమావేశం ఉంటుందని ఏరియా అధికార ప్రతినిధి దేవరకొండ మధు తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. ముఖ్యంగా సంఘం, కార్మికుల సమస్యలపై చర్చిస్తారు. ప్రస్తుత ఎన్నికల్లో కార్మిక కుటుంబాల ఓట్లు కీలకం కానున్న దృష్ట్యా వారు నాయకులతో చర్చిస్తారని తెలిపారు. జాతీయ కార్మిక సంఘాలు కాలరాసిన వారసత్వపు ఉద్యోగాలను సీఎం కేసీఆర్ కారుణ్య నియామకా ల పేరుతో సాధించిన విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించను న్నారు. ఏరియాలోని టీబీజీకేఎస్ నాయకు లం ద రు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Urgent Requirement Female Tele-callers in Corporate Banking, Finance Sector, Salary+Incentives. Job Location Hanamkonda. Cell: 8886188690
NTW-5680

★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

CHANGE OF NAME

I, MOHAMMAD HABEEB (New Name), previously called HABBEB (Old Name), and residing at H.No. 24-2-119, Ambedkar Nagar, Darga, Kazipet Mandal, Hanumakonda Dist.-506004, Telangana State, India and solemnly declare.

CHANGE OF NAME

★I, the undersigned NIKHAT, W/o MOHAMMED AZEEMUDDIN KHAN R/o. H.No. 7-7-177, Ujili Base, Hanamkonda, Hanumakonda District - 506001, Telangana State, India, I have change my Name to SAFIYASULTANA to NIKHAT, W/o MOHAMMED AZEEMUDDIN KHAN and solemnly declare.
NTW-000

PLOT FOR SALE

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

HMDA అప్రూవ్డ్ ప్లాటు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565